## జోరుగా బెల్ట్ షాపుల దందా!



పండుగ వేళ విచ్చల విడిగా
మద్యం విక్రయాలు
వైన్ షాపుల నుంచి
బెల్ట్ షాపులకు తరలింపు?
పట్టించుకోని అధికారులు
చర్యలు తీసుకోవాలని
ప్రజల డిమాండ్

2




# మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం । 20 । అక్టోబర్ । 2026 పేజీలు: 9


# ముగిసిన బతుకమ్మ సంబరాలు





నేటి దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు.
జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యం లో ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ పండుగ.
నేటి దసరా వేడుకలకు సిద్ధమైన అంబేద్కర్ స్టేడియం.
సంగారెడ్డిలో దసరా వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు
అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి
వేదిక, సౌండ్, సీటింగ్ ఏర్పాట్లపై నిర్వాహకులకు
పలు సూచనలు.
రావణ దహనం, బాణాసంచా కాల్చే సమయంలో
భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం.

2



## మహిషాసుర మర్ధినిదేవిగా భక్తులకు దివ్యదర్శనం



3

# టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



3

పరీక్షలు ప్రశాంత వాతావరణంలో
నిర్వహించేందుకు అన్ని చర్యలు.
జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

సంగారెడ్డి, అక్టోబర్ 19 మనం న్యూస్ ప్రతినిధి :-- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ.జీ.పీ.ఎస్.సీ) ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు (సీబీటీ) పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.




# టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు.**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**






సంగారెడ్డి, అక్టోబర్ 19 మనం న్యూస్ ప్రతినిధి :-- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ.జీ.పీ.ఎస్.సీ) ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు (సీబీటీ) పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

కాలుష్య నియంత్రణ మండలిలో అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-ఐఐ), అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి సంబంధించి పరీక్షల నిర్వహణపై టీ.జీ.పీ.ఎస్.సీ చైర్మన్ బుర్రా వెంకటేశం సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి పలు సూచనలు చేశారు.

కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలోని గీతం యూనివర్సిటీలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-ఐఐ) పోస్టులకు సంబంధించి రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 150 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. మొదటి సెషన్కు ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారని తెలిపారు. రెండో సెషన్కు మధ్యాహ్నం 1 గంట నుంచి అనుమతిస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఈ సమయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, పుస్తకాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడంతో పాటు, కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా యువజన క్రీడల శాఖ ఇన్చార్జి అధికారి అఖిలేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బతుకమ్మ సంబరాలు

**నేటి దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు.**

**జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యం లో ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ పండుగ.**

**నేటి దసరా వేడుకలకు సిద్ధమైన అంబేద్కర్ స్టేడియం.**

**సంగారెడ్డిలో దసరా వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు**

**అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి**

**వేదిక, సౌండ్, సీటింగ్ ఏర్పాట్లపై నిర్వాహకులకు పలు సూచనలు.**

**రావణ దహనం, బాణాసంచా కాల్చే సమయంలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం.**



సంగారెడ్డి అక్టోబర్ 19 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి లో సద్దుల బతుకమ్మ సంబురాలు ముగిశాయి.. ఇక దసరా ఉత్సవాల సందడి మొదలైంది. బతుకమ్మ వేడుకలతో పూల పరిమళాలు వెదజల్లిన సంగారెడ్డి పట్టణం ఇప్పుడు విజయదశమి వేడుకలకు ముస్తాబవుతోంది. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కింది బజార్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా ముగియగా అంబేద్కర్ స్టేడియంలో దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కింది బజార్ చెరువు కట్టపై ఎనిమిది టన్నుల పూలతో ఏర్పాటు చేసిన 32 అడుగుల మహా బతుకమ్మ, ఆరు వేదికలపై మహిళల ఆటపాటలు, కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేలాది మంది మహిళల సందడితో బతుకమ్మ సంబురాలు ముగిశాయి.

**దసరా ఏర్పాట్లపై జగ్గారెడ్డి ప్రత్యేక దృష్టి**

సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న దసరా వేడుకల ఏర్పాట్లను సోమవారం రాత్రి జగ్గారెడ్డి స్వయంగా పరిశీలించారు. స్టేడియం అంతటా కలియతిరుగుతూ వేదిక నిర్మాణం, సౌండ్ సిస్టమ్, ప్రేక్షకుల సీటింగ్ ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

వేడుకలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన వేదిక ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు వివరించారు. సామాన్య ప్రజలు సైతం కార్యక్రమాలను సౌకర్యవంతంగా వీక్షించేలా సీటింగ్ ఉండాలని సూచించారు.

**చివరి వరుసకూ స్పష్టంగా వినిపించేలా సౌండ్**

దసరా ఉత్సవాల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల ప్రదర్శనలు స్టేడియంలోని ప్రతి ఒక్కరినీ అలరించేలా ఏర్పాట్లు ఉండాలని జగ్గారెడ్డి సూచించారు. ముఖ్యంగా వేదికపై నుంచి వచ్చే శబ్దం స్టేడియం చివరి వరుసలో కూర్చున్న వ్యక్తికి సైతం స్పష్టంగా వినిపించేలా అత్యాధునిక సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన భారీ రావణాసురుడి ప్రతిమను జగ్గారెడ్డి పరిశీలించారు. రావణ దహనం నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై నిర్వాహకులతో చర్చించారు. రావణ దహనాన్ని తిలకించేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం దసరా వేడుకల్లో భాగంగా కాల్చేందుకు సిద్ధం చేసిన బాణాసంచాను పరిశీలించారు. బాణాసంచా కాల్చే సమయంలో భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వీక్షకులకు సురక్షిత దూరంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.

గత మూడు దశాబ్దాలుగా సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భారీ రావణాసురుడి ప్రతిమ దహనం, ఆకట్టుకునే బాణాసంచా ప్రదర్శనలు, ప్రముఖ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయి.





బతుకమ్మ సంబురాలతో ఇప్పటికే పండుగ శోభను సంతరించుకున్న సంగారెడ్డి పట్టణంలో దసరా వేడుకలను సైతం అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బతుకమ్మ పాటల సందడి ముగిసిన వెంటనే విజయదశమి వేడుకల హడావుడి మొదలవడంతో పట్టణంలో పండుగ వాతావరణం కొనసాగుతోంది.

ఈ కార్యక్రమం లో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు జార్జ్, బొంగుల రవి,కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీహరి, బెస్త నగేష్ తదితరులు పాల్గొన్నారు

# జోరుగా బెల్ట్ షాపుల దందా!

**పండుగ వేళ విచ్చల విడిగా మద్యం విక్రయాలు**

**వైన్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు తరలింపు?**

**పట్టించుకోని అధికారులు**

**చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

నంగునూరు, అక్టోబర్ 19 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దసరా పండుగ నేపథ్యంలో మద్యం విక్రయాలు పెరిగాయి. గ్రామాల్లో వీధికి ఒక బెల్టుషాపు వెలిసింది. కొన్ని గ్రామాల్లో టీ కొట్టుల్లో, కిరాణా దుకాణాల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులతో పాటు పోలీసులు ఈ విషయాన్ని చూసి చూడనట్లు వదిలి వేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. విచ్చలవిడిగా గ్రామాల్లో మద్యం విక్రయిస్తుండడంతో యువకులు మద్యానికి బానిసలు అవుతున్నారు. మద్యానికి బానిసైన వార్ కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతుండగా గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయించే వారు లక్షలకు పడగలెత్తుతున్నారు. మండల కేంద్రంలోని కొన్ని వైన్ షాపుల ఆటోల్లో, ద్విచక్ర వాహనాలపై బెల్టాపులకు మద్యం తరలిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఉన్నా పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.




**గ్రామాల్లో యథేచ్ఛగా విక్రయాలు?**

గ్రామీణ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. అధికారికంగా అనుమతి పొందిన దుకాణాల నుంచి మద్యం కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారా? నిబంధనలకు విరుద్ధంగా మద్యం నిల్వలు ఏర్పాటు చేస్తున్నారా? అనే అంశాలపై అధికారులు విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ కావాల్సి ఉంది.

**అధికారుల నిఘా ఏదీ?**

అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు సంబంధిత శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, మండలంలో పరిస్థితిపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ముఖ్యంగా పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో మద్యం విక్రయాలు పెరిగే అవకాశం ఉన్నందున వైన్షాపుల నుంచి జరిగే సరఫరా, మద్యం నిల్వలు, విక్రయాల తీరుపై నిఘా పెట్టాలని కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**యువతపై ప్రభావం.. నియంత్రణ అవసరం**

గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉంటే యువతపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ విక్రయాల వల్ల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, సామాజిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్రమ మద్యం విక్రయాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నంగునూరు మండలంలోని వైన్ షాపులు, అనుమానిత బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వహించి, అక్రమ మద్యం తరలింపు లేదా విక్రయాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మహిషాసుర మర్ధినిదేవిగా భక్తులకు దివ్యదర్శనం

**వైభవంగా అష్టోత్తర శతకలిశాభిషేకం**

**ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దంపతులు**







వర్గల్ అక్టోబర్19 (మనంన్యూస్):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో సోమవారం శ్రీ విద్యాధరి అమ్మవారు మహిషాసురమర్ధినిదేవి అవతారంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు ఘనంగా అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించగా, ఆలయ బాధ్యులు రాజశేఖర శర్మ ప్రధాన కలశాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వం పొందగా, ఆధ్యాత్మిక శోభ,భజన కార్యక్రమాలు శ్రీ విద్యాధరి అమ్మవారి వైభవాన్ని చాటి చెప్పాయి. వేద విద్యార్థులు, ఆలయ పండితులు, దీక్షాదారులు, భక్తుల భజనలు క్షేత్రంలో ఆధ్యాత్మికతను స్ఫురింపజేయగా, వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, మహా పూర్ణాహుతి, 108 కలశాల ప్రతిష్ట తదితర కార్యక్రమాలు నిర్వహించి శాస్త్రోక్తంగా పూజలు చేశారు.ఈ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతోపాటు మహా ప్రసాదం అందజేయగా, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూాకుంట నర్సారెడ్డి, మధుశ్రీ దంపతులు, సిద్దిపేట్ డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా వారికి ఆలయ అర్చకులు అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# గజ్వేల్‌లో ఘనంగా బతుకమ్మ పండుగ

**పాండవుల చెరువు వద్దకు మహిళలు**

**పటిష్టమైన బందాబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు**

**మున్సిపాలిటీ ఆధ్వర్యంలో డీజే పాటల ఏర్పాట్లు**

**అందంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులు**

గజ్వేల్ అక్టోబర్ 19 మనం న్యూస్. గజ్వేల్ పట్టణంలో బతుకమ్మ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం ఉదయం నుండి రకరకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి సాయంత్రం ఆటలు ఆడుకుంటూ ఒకచోట మహిళలు గుమ్మి కూడారు. ముఖ్యంగా బతుకమ్మ తయారీలో గుణకపువ్వు, పట్టుకుచ్చుల పువ్వు, గడ్డి పువ్వు, తంగేడు పువ్వు, బంతిపూలు, తోపాటు తదితర రకాల పువ్వులను పేర్చి అందంగా నిర్వహించారు. సాయంకాలం గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువు వద్దకు బతుకమ్మలతో ఊరేగింపుగా వెళ్లడం జరిగింది అనంతరం అక్కడ ఆటపాటలతో కోలాటాల మధ్య ఘనంగా బతుకమ్మ పండుగను మహిళలు నిర్వహించుకున్నారు. మహిళలకు తోడుగా పురుషులు కూడా పాండవుల చెరువు వద్దకు తరలి రావడం జరిగింది . పట్టణంలోని ప్రజలు పూర్తిస్థాయిలో పాండవుల చెరువు వద్దకు రాగా వారితో పాటు వారి చుట్టాలు కూడా బతుకమ్మ నిమజ్జనానికి రావడంతో పాండవుల చెరువు ప్రాంతం కిక్కిరిసిపోయింది. ప్రతి సంవత్సరం కూడా ఇలానే నిమజ్జనానికి



జనాలు రావడం జరుగుతుందని ముందుగానే అంచనా వేసిన పోలీస్ శాఖ వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. గజ్వేల్ పట్టణ సీఐ రవికుమార్ తో పాటు ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ లో ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే ప్రతిసారిలాగా ఈసారి కూడా మున్సిపాలిటీ వారు అందమైన వేదికని ఏర్పాటు చేసి అందంగా అలంకరించి పెద్దగా అలంకరించి తీసుకు వచ్చిన బతుకమ్మలను గుర్తించి వారికి బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆయా పార్టీల నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడం జరిగింది.



# జడ్పీఎల్ క్రికెట్ లీగ్ విజేతగా నిలిచిన జట్టుకు రూ.60వేలు నగదును బహుకరించిన రాష్ట్ర మాజీ మంత్రి ఏసీఆర్

జహీరాబాద్ అక్టోబరు 19 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి మినీ స్టేడియంలో జరుగుతున్న జడ్పీఎల్ క్రికెట్ లీగ్ లో విజేతగా నిలిచిన జట్టుకు రాష్ట్ర మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టరు ఏ చంద్రశేఖర్ 60వేల రూపాయల నగదును బహుకరించారు. సోమవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ఫైనల్ మ్యాచులో తలపడి, విజేతగా (విన్నర్) నిలిచిన జట్టు జీయాన్ స్యాండ్ సప్లయి అండ్ రన్నరప్ గా నిలిచిన జట్టుకు ఖాన్ సీసీ ఐడిఎస్ఎంటి తన వంతు సహకారంగా నగదు బహుమతులను అందజేశారు..




ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టరు ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడం, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం తన వంతు లక్ష్యంగా సహాయ సహకారాలు ఎల్లపుడు అందిస్తామని హామీ ఇచ్చారు.

క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయిని ఆయన చెప్పారు.,ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడం ద్వారా వారు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం కలుగుతుందిని ఆయన పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ ఛైర్మెన్ మొహమ్మద్ యూనుస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నరేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంజి హుగ్గెల్లి రాములు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అర్షద్ అలీ, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు కండెం నర్సిములు, న్యాల్ కల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బసంతపూర్ శ్రీనివాస్ రెడ్డి,మొగుడంపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్ అహ్మద్, స్థానిక మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మొహమ్మద్ ఖాజా మియా, వివిధ వార్డుల కౌన్సిలర్లు మహేష్ కుమార్, సయ్యద్ నిజాం, చౌహాన్ వకీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ మొయిజొద్దీన్, మొహమ్మద్ గౌస్, మొహమ్మద్ అయుబ్, శ్రీనివాస్ రాథోడ్,జడ్పీఎల్ లీగ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## నాగ్వార్ గ్రామమున గృహప్రవేశమునకు హాజరైన రాయికోడ్ మండల కాంగ్రెస్ నాయకులు

మనం న్యూస్ రాయికోడ్ మండలం అక్టోబర్ 19: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో 19-10-2026నాడు కూనదొడ్డి దేవమ్మ/శంకరయ్య నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశం కార్యక్రమం సోమవారం రాష్ట్ర వైద్యాఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశాలతో రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేశారు.ప్రభుత్వం పార్టీలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలు,పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తుంది.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామం.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోల కేదార్ నాథ్ పాటిల్,గ్రామ సర్పంచ్ గురుదాస్,మాజీ డిసియంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్,ఏయంసి చైర్మన్ సుదాకర్ రెడ్డి,మాజీ యంపిపి భస్వరాజు పాటిల్,ఏయంసి వైస్ చైర్మన్ వినయ్ కుమార్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,ఏయంసి డైరెక్టర్ విఠల్,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షుడు ఎ.ప్రభాకర్,నాయకులు రాజు యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు రఫిక్,సుల్తాన్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కొండపాకలో కార్మికుల పట్ల ఆప్యాయత చాటుకున్న మాజీ జడ్పీటీసీ అనంతుల అశ్విని-ప్రశాంత్

కొండపాక, అక్టోబర్ 20(మనం న్యూస్ ):దసరా పండుగ సందర్బంగా మాజీ జడ్పీటీసీ అనంతు ల అశ్విని ప్రశాంత్ కొండపాక గ్రామపంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేసి ముందు గా అందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు గ్రామపంచాయతీ లలో కార్మికులు లేనిదీ గ్రామాలన్నీ అపరిశుభ్రంగా అవుతాయని ప్రతి ఒక్కరూ గ్రామాన్ని వారి సొంత ఇంటిలా చూసుకోవాలని వారు చెప్పుకొచ్చారు అలాగే రానున్న రోజులలో ఆఖ్ఖి ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ఆఖ్ఖి నాయకులు సింగటం రాములు,రేపాక స్వామి, బొద్దుల తిరుపతి, మంతెన నాగరాజు, పోయిల శ్రీనివాస్, మంతురి మహేష్ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజావాణికి ఒకే ఒక్క దరఖాస్తు

**- రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక అర్జీ స్వీకరణ**

**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక**

**- ఎంపీఓ హరిశంకర్ గౌడ్**




పటాన్చెరు, అక్టోబర్ 19 (మనం న్యూస్):

పటాన్చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒకే ఒక్క దరఖాస్తు అందింది. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యపై ఒక దరఖాస్తును అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీఓ హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమం మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వివరాలతో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక దరఖాస్తు స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో తాహసిల్దార్ హరిబాబు, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొండపాక గ్రామ సర్పంచ్ మంచాల నవీన శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానిచ్చిన దుర్గ యూత్ సభ్యులు

కొండపాక అక్టోబర్ 20 (మనం న్యూస్ )కొండపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిచి అన్ని అభివృద్ధి పనులలో కొండపాక గ్రామాన్ని తీర్చి దిద్దుతున్న కొండపాక సర్పంచ్ మంచాల నవీన శ్రీనివాస్ గౌడ్ గారునీ కొండపాక గ్రామ దుర్గ యూత్ సభ్యులు గుర్తించి, వారికి చిరు సన్మానం చేయడం జరిగింది అలాగే కొండపాక సర్పంచ్ నవీన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని చెప్పు కొచ్చారు మా గ్రామ ప్రజలు, యువత మాకు అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయం కొనియాడారు గ్రామ యువత డ్రగ్స్ కీ గంజాయి కీ బానిస కాకుండా ప్రతి పండగకు



ఆటలు నిర్వహించి యువత పక్క దారి పట్టకుండా చూస్తామని చెప్పుకొచ్చారు అలాగే కొండపాక గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ ఇలాగే ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు దుర్గమాత ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో దుర్గమాత యూత్ సభ్యులు యాదగిరి, ప్రసాద్, కిషన్, రమేష్, గణపురం సంతోష్ మరియు కొండపాక గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పండుగ వేళ జోరుగా బెల్ట్ షాపులు.. కల్తీ మద్యం విక్రయాలపై నిఘా ఏదీ?

**హుస్నాబాద్లో ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంపై విమర్శలు.. ప్రజల ఆరోగ్యంపై ఎవరిది బాధ్యత?**

**అప్రమత్తంగా ఉండాల్సిన సమయంలోనూ అలసత్వమేనా?**

**జర్నలిస్టుల ఫోన్లకూ స్పందన కరువు!**




హుస్నాబాద్, రిపోర్టర్: అక్టోబర్ 19 మనం న్యూస్: పండుగ వచ్చిందంటే చాలు.. పట్టణాలు, గ్రామాల్లో మద్యం విక్రయాలు జోరందుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో అనధికార బెల్ట్ షాపుల నిర్వహణ, కల్తీ మద్యం విక్రయాలపై అనుమానాలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలో మద్యం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ నిఘా ఏ మేరకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పండుగ వేళ మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**బెల్ట్ షాపులపై నియంత్రణ ఏదీ?**

ప్రభుత్వ అనుమతి పొందిన మద్యం దుకాణాలకే పరిమితం కావాల్సిన విక్రయాలు, నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాలకు విస్తరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పండుగలు, సెలవు దినాల్లో మద్యం విక్రయాలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాల్సి ఉంది. గ్రామాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి. అయితే హుస్నాబాద్ ప్రాంతంలో బెల్ట్ షాపుల నిర్వహణపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

**కల్తీ మద్యం విక్రయిస్తే ప్రజల ఆరోగ్యానికి ముప్పు!**

మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరడం ఒక అంశమైతే, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం అంతకంటే ముఖ్యమైన బాధ్యత. కల్తీ మద్యం విక్రయాలు జరిగితే ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. అందువల్ల మద్యం నాణ్యతపై అనుమానాలు వచ్చినప్పుడు అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించాలి. అక్రమ విక్రయాలను అరికట్టడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**ప్రభుత్వ ఆదాయమే లక్ష్యమా.. ప్రజల ఆరోగ్యం పట్టదా?**

ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే మద్యం విక్రయాల వ్యవస్థలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఉండాలి. ఆదాయం వస్తుందనే కారణంతో అక్రమ విక్రయాలపై చూసీచూడనట్లు వ్యవహరిస్తే నష్టపోయేది సామాన్య ప్రజలే. పండుగను సంతోషంగా జరుపుకోవాల్సిన ప్రజలు కల్తీ మద్యం తాగి అనారోగ్యాన్ని కొనితెచ్చుకునే పరిస్థితులు ఏర్పడకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులపై ఉంది.

**జర్నలిస్టుల ఫోన్లకూ స్పందన కరువు!**

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించే జర్నలిస్టులు సంబంధిత అధికారులను సంప్రదించినప్పుడు స్పందన లభించకపోవడంపై కూడా అసంతృప్తి వ్యక్తమవుతోంది. మీడియా అంటేనే ఎక్సైజ్ అధికారులకు చిన్న చూపుగా మారింది.

ప్రజలకు సంబంధించిన అంశాలపై అధికారులు అందుబాటులో ఉండి సమాచారం ఇవ్వడం, ఫిర్యాదులపై స్పందించడం కీలకం. మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల నిర్వహణ, కల్తీ మద్యం అనుమానాల వంటి సున్నితమైన అంశాలపై అధికారుల స్పందన మరింత అవసరం.

**ఇప్పటికైనా అధికారులు మేల్కొంటారా?**

పండుగల సమయంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పద మద్యం నిల్వలను పరిశీలించి, అక్రమ విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. హుస్నాబాద్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోనూ ఎక్సైజ్ శాఖ నిఘాను ముమ్మరం చేయాల్సిన అవసరం ఉంది. బెల్ట్ షాపులపై వస్తున్న ఆరోపణలు, కల్తీ మద్యం విక్రయాలపై అనుమానాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి.

పండుగ అంటే ఆనందంగా కుటుంబాలతో గడపడం.. మద్యం మత్తులో ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుకోవడం కాదు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యమే ప్రాధాన్యంగా ఎక్సైజ్ శాఖ పనిచేసి, అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

గమనిక: బెల్ట్ షాపులు, కల్తీ మద్యం విక్రయాలపై ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కానందున, ప్రచురణకు ముందు స్థానిక ఎక్సైజ్ అధికారుల వివరణ తీసుకుంటే కథనానికి మరింత విశ్వసనీయత ఉంటుంది.

# ప్రజావాణికి 11 ఫిర్యాదులు





**ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ పాండు.**

సంగారెడ్డి, అక్టోబర్ 19 మనం న్యూస్ ప్రతినిధి :-- ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా, ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పాండు అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలపై అదనపు కలెక్టర్కు అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 11 ఫిర్యాదులు అందాయి. డివిజన్ల వారీగా సంగారెడ్డి నుంచి 3, నారాయణఖేడ్ నుంచి 1, జహీరాబాద్ నుంచి 2 ఫిర్యాదులు రాగా, కలెక్టరేట్ ప్రజావాణికి 5 ఫిర్యాదులు అందాయి. అందోల్ డివిజన్ నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేదు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# శంశోద్దీన్ పూర్‌లో దుర్గామాత దర్శనం

**గ్రామ సుభిక్షత కోసం ప్రత్యేక పూజలు**

రాయికోడ్, అక్టోబర్ 19(మనం న్యూస్): సంగారెడ్డి జిల్లా రాయకోడు మండల పరిధిలోని శంశోద్దీన్ పూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ దుర్గా మాతను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బాలాజీ నరసింహులు, కుశ్నూర్ గ్రామ సర్పంచ్ రాజుశేఖర్ గౌడ్, సంగమేశ్వర్ - గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రకాష్ - ఆత్మ కమిటీ డైరెక్టర్, తుకారాం - ఉప సర్పంచ్, ప్రకాష్ - గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు, వెంకటేశం - ఇందిరమ్మ కమిటీ మెంబర్, సీను, శాంతం - వార్డు మెంబర్లు, నందం విట్టల్, బ్యాటప్ప మంచేందర్, సంగయ్య స్వామి, డేవిడ్, సంగమేష్, బాగువాందాస్, పండరి, ప్రకాష్, అశోక్, భవాని సేన యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రాయికోడ్ గ్రామంలో ఘనంగా శ్రీ ముమ్మదేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు

**– 9వ రోజున దుర్గామాత దర్శనం**



రాయికోడ్, అక్టోబర్ 19(మనంన్యూస్): సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని రాయికోడ్ గ్రామంలో వెలిసిన శ్రీ ముమ్మదేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఈరోజు 9వ రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. భక్తుల కోలాహలంతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. ఈ కార్యక్రమంలో రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, రాయికోడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేదార్నాథ్ పాటిల్, తాజా మాజీ మండల అధ్యక్షులు నర్సింలు, కుశ్నూర్ గ్రామ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, సింగీతం మాజీ తాజా యువజన అధ్యక్షులు ప్రభాకర్, సింగీతం, కురుమ సంఘం యువజన నాయకుడు రాయిపల్లి రాజు, రఫిక్ తదితరులు పాల్గొన్నారు,భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయి

**నాయబ్ తహశీల్దారు**
**మొహమ్మద్ జుబేర్**
**క్రీడల్లో గెలుపోటములు సహజం**
**మండలం ఎంపీడీఓ శ్రీనివాస్**
**గొటిగార్ పల్లి ప్రీమియర్ లీగ్ 5 విజేతగా**
**చిరాగ్ పల్లి సీసీ జట్టు**





జహీరాబాద్ అక్టోబరు 19 మనం న్యూస్: క్రీడల్లో అంకితభావం, క్రమశిక్షణతో ఆడినవారు చివరికి విజేతలుగా నిలుస్తారని, గెలిచినవారు పొంగిపోకుండా, ఓడిన వారు కృంగిపోకుండా ముందుకు సాగి వచ్చే ఏడాది జరగబోయే టోర్నీకి సిద్ధం కావాలని మొగుడం పల్లి మండల నాయబ్ తహశీల్దారు మొహమ్మద్ జుబేర్ అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఆయన చెప్పారు. సోమవారంనాడు మొగుడంపల్లి మండల పరిధిలోని గోటిగార్ పల్లి గ్రామంలో జిపిఎల్ సీజన్5 (2026) ముగింపును పురస్కరించుకొని గ్రామ సర్పంచి ప్రవీణ్ రెడ్డి ఆహ్వానం మేరకు మండల నాయబ్ తహశీల్దారు మొహమ్మద్ జుబేర్, ఎంపీడిఓ శ్రీనివాస్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

ఫైనల్ పోటీల్లో భాగంగా శేఖపూర్ తండా సిసి మరియు చిరాగ్ పల్లి సిసి జట్ల మధ్య జరిగిన పోరులో శేఖపూర్ తండా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడంతో మొదట బ్యాటింగ్ చేసిన చిరాగ్ పల్లి సిసి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేయగా, 97 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శేఖపూర్ సిసి 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 79 పరుగులే చెయ్యడంతో చిరాగ్ పల్లి 17 పరుగుల తేడాతో విజయం సాధించి గొట్టిగార్ పల్లి ప్రీమియర్ లీగ్. 5 విజేతగా నిలిచి రెండవసారి విజేతగా నిలిచి 80 వెయ్యిల నగదుతో పాటు ట్రాఫిని కైవసం చేసుకోగ, రన్నరప్ గా నిలిచినా శేఖపూర్ సిసి 40 వెయ్యిల నగదుతో పాటు ట్రాఫిని నాయబ్ తహశీల్దారు మొహమ్మద్ జుబేర్, ఎంపిడిఓ శ్రీనివాస్ ల చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక కాలం యువతరం సెల్ ఫోన్ ల బాట పట్టడం ఆందోళనకరమని, ప్రతి గ్రామాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల మనం యువతకు సన్మార్గంలో నడిపే వారం అవుతామని, ప్రతి గ్రామంలో సర్పంచులు చొరవ తీసుకొని ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించాలని కోరారు. అదే విధంగా క్రీడల్లో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని పట్టుదల క్రమశిక్షణ ప్రదర్శించిన జట్టు అంతిమంగా విజయం సాధిస్తుందని అన్నారు. టోర్నిలో 3 వ, 4 వ స్థానాల్లో నిలిచినా జట్లకు 10 వెయ్యిల చొప్పున నగదు ప్రైజ్ మనిని సునీల్ శెట్టి, సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ పాండు, లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, ఖాన్ జమాల్ పుర్ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, సీనియర్ నాయకులు, లియాఫీ సంఘం జహిరాబాద్-నారాయణ్ ఖేడ్ అధ్యక్షులు ఈ విఠల్ గౌడ్, డీలర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ పండు, మాజీ సర్పంచ్ జయరాజ్, మాజీ ఎంపిటిసి బిచప్ప, వార్డు సభ్యులు టి సిద్దయ్య, నిర్వాహకులు నర్సింలు, సునీల్, నరేష్, నాథన్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా



**నియోజకవర్గం ప్రజలకు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు**
**తెలియజేసిన బిఆర్ఎస్ నేత ఖీజర్**

జహీరాబాద్ అక్టోబరు 19 మనం న్యూస్:చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పర్వదినమని, రావణుని ధర్మ యుద్ధంలో రాముడు ఓడించిన సందర్భంగా విజయదశమి పర్వదినమని బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ సామాజిక సేవకులు ఖిజర్ యాఫై అన్నారు. అత్యంత పెద్ద పర్వదినమయినా విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడి పంటలతో కళకళలాడాలని, వ్యాపార వర్గాలు అధిక లాభాలు గడించి, లాభాలా బాట పట్టాలని కాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలకు ఖిజర్ యాఫై విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మల్లికార్జున నగర్లో మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు

**– దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు**

రామచంద్రపురం, అక్టోబర్ 19 (మనం న్యూస్): రామచంద్రపురంలోని మల్లికార్జున నగర్ కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి అలంకరణ భక్తులను ఆకట్టుకోగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నవరాత్రి ఉత్సవాలతో మల్లికార్జున నగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతిరోజూ అమ్మవారికి వివిధ రూపాల్లో అలంకరణలు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో భక్తులు భక్తిపారవశ్యంలో పాల్గొంటున్నారు. ఉత్సవాలు భక్తుల సందడి మధ్య కొనసాగుతున్నాయి.





# ఎల్గోయి గ్రామంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.**

మనూర్, అక్టోబరు 19(మనం న్యూస్):నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో సుందరంగా అలంకరించారు.

ఇందులో భాగంగా సోమవారం అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో

భక్తులకు దర్శనమిచ్చారు. అలంకారంలో అమ్మవారిని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులతో భగవంతుని కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి, తమ కుటుంబాల సుఖసంతోషాల కోసం మొక్కుకున్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి నామస్మరణతో మారుమోగింది. అనంతరం అమ్మవారి మాలాధారులు అమ్మవారి కి ఇరుముడి తెచ్చారు. ఈకార్యక్రమం అబెంద్ద లక్ష్మారెడ్డిఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, అమ్మవారి మాలాధారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జహీరాబాద్ శివాలయం ప్రాంతంలో రావణ దహన కార్యక్రమ ఏర్పాట్లు పూర్తి

**పట్టణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు**

**మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్**

జహీరాబాద్ అక్టోబరు 19 మనం న్యూస్: విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలోని శివాలయం ప్రాంతంలో మంగళవారం నిర్వహించనున్న రావణ దహన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఏర్పాట్లను స్థానిక మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్, మున్సిపల్ కమిషనరు జి ప్రభాకర్ యాదవ్ తో కలిసి పరిశీలించారు. పండుగ వేడుకలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రావణ దహన కార్యక్రమం నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించిన చైర్మన్, వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో పరిశుభ్రత, ప్రజల రాకపోకలకు అనుకూలమైన వాతావరణం, భద్రతపరమైన చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. పండుగ వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో



జరిగేలా సంబంధిత అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.దసరా పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని మహమ్మద్ యూనుస్ పేర్కొన్నారు. రావణ దహనం కార్యక్రమం సందర్భంగా ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు సురక్షితంగా వేడుకలను వీక్షించేలా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పండుగను సంప్రదాయపద్ధంగా, సంతోషంగా నిర్వహించడంతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదర భావాన్ని పెంపొందిస్తాయని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి వేడుకల్లో పాల్గొనడం మన సమాజంలోని సామరస్యానికి నిదర్శమని పేర్కొన్నారు. జహీరాబాద్ పట్టణంలో పండుగ వేడుకలు ప్రజలకు ఆనందాన్ని పంచేలా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ₹మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ పట్టణ ప్రజలందరికీ విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.₹ ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో విజయాలు, అభివృద్ధి, సంతోషం నిండాలని, జహీరాబాద్ పట్టణం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.

'దసరా పండుగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ చెడును విడిచిపెట్టి మంచి మార్గంలో నడవాలని, సమాజ శ్రేయస్సు కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.' పట్టణ ప్రజలందరూ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాలతో, సురక్షితంగా జరుపుకోవాలని కోరారు. రావణ దహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని చైర్మన్ సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో దసరా వేడుకలు ఘనంగా, ప్రశాంతంగా జరగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు ప్రభాకర్, డీఎస్పీ సైదా నాయక్, ఎస్ఐ ఎన్ లవకుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొత్త కాపు శిరీష సురేందర్ రెడ్డి, అగ్నిమాపకా శాఖ అధికారులు, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు నామరవి కిరణ్, ఆర్య వైశ్య యూత్ ప్రెసిడెంట్ షణ్ముఖ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్ తదితరులు పాలుగోన్నారు.





# సిద్ధిపేటలో పశువుల దొంగల ముఠా పట్టివేత

**నలుగురు నిందితులు అరెస్ట్**

**20 మేకలు, గొర్రెలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**సీసీటీవీ ఆధారాలతో కేసును ఛేదించిన పోలీసులు**

**పోలీసులను అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్**



నంగునూరు, అక్టోబరు 19 మనం న్యూస్ :- సిద్ధిపేట పరిసర ప్రాంతాలలో పాటు రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా మేకలు, గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను చిన్నకోడూరు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి తొమ్మిది మేకలు, 11 గొర్రెలు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.

**ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన దొంగతనాలు**

చిన్నకోడూరు మండలం సికింద్లాపూర్ గ్రామానికి చెందిన వరకొట్టు లింగం తనకు చెందిన ఆరు గొర్రెలు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నమ్మదగిన సమాచారం, సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

**పగలు రెక్కీ.. రాత్రి వేళల్లో చోరీలు**

పోలీసుల విచారణలో మహమ్మద్ అబ్దుల్ రహమాన్ అలియాస్ ఎంసారపు శేఖర్, గొల్లెన రాజు, బొంతల రాజు, గండికోట వెంకటేశ్ అనే నలుగురు కలిసి పశువుల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. గ్రామాల శివార్లలోని మేకలు, గొర్రెల షెడ్లను లక్ష్యంగా చేసుకొని, పగటిపూట రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో జీవాలను దొంగిలించే వారని పోలీసులు తెలిపారు. చోరీ చేసిన పశువులను కేశవపట్నం గ్రామంలోని ఓ షెడ్లో దాచే వారని సిద్ధిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి వెల్లడించారు.

**నిందితుల రిమాండ్**

నిందితుల నుంచి మొత్తం 20 జీవాలు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నలుగురు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

**పోలీసు బృందానికి సీపీ అభినందనలు**

ఈ కేసును వేగంగా ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్ధిపేట రూరల్ సీఐ సీహెచ్. విద్యాసాగర్, చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్, పోలీసు సిబ్బంది తిరుపతి, పరశురాములు, సీసీఎస్ సిబ్బంది యాదగిరి, జగదీశ్ లను సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.



## సిద్దేశ్వరాలయంలో రుద్రాభిషేకం, కుంకుమార్చన

జహీరాబాద్ అక్టోబరు 19 మనం న్యూస్:జహీరాబాద్ పట్టణం మాణిక్ ప్రభు మొహల్లా అల్గోల్ రోడ్డు లోని శ్రీ మంగళ గౌరీ సమేత సిద్దేశ్వరాలయంలో అశ్వీయుజ సోమవారంనాడు సందర్భంగా రుద్రాభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఇక్కడి ఆలయ ఈఓ శివరుద్రప్ప ఆదేశాల మేరకు అర్చకులు సంగమేశ్వర్ స్వామి ఈ క్రతువును నిర్వహించారు. జహీరాబాద్ కు చెందిన అశోక్ పాటిల్, మీరా పాటిల్, సిద్ధాంష్ పాటిల్, మనీషా పాటిల్ లు అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి అమావాస్య తో పాటు ప్రతి సోమవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శరన్నవరాత్రుల సందర్భంగా రాజ రాజేశ్వరి అమ్మవారిని రంగు, రంగుల పుష్పాలతో ప్రత్యేకించి అలంకరించారు.

## అక్కన్నపేటలో బంజారా భవనం నెలకొల్పాలి

**సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు బానోత్ వెంకటేష్ నాయక్**



అక్కన్నపేట అక్టోబర్ 19 (మనం న్యూస్): అక్కన్నపేట మండలంలో బంజారాల చిరకాల వాంఛ అయిన బంజారా భవన్ ను నెలకొల్పాలని, అదేవిధంగా హుస్నాబాద్ లో నిర్మాణంలో ఉన్న బంజారా భవన్ ను అతి త్వరగా పూర్తి చేయాలని అక్కన్నపేట్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బానోతు వెంకటేష్ నాయక్ అన్నారు. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ను కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి వివరించారు. తండాల గ్రామపంచాయతీలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని ఇంకా కొన్ని తండాలలో రోడ్లు సాంక్షన్ చేసి పనులు పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అక్కన్నపేట మండలం బంజారా సర్పంచ్ లు తిరుపతి నాయక్,ప్రమీల, సోమా నాయక్,జి.శిలా రాజలింగం, రాజు, చిన్నా నాయక్, మన్నేమ్మ, మోహన్ నాయక్, సునీత, రాజు నాయక్, లకపతి నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైక్ని శ్రీనివాస్,ఉప సర్పంచ్ వినోద్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు భిక్షపతి నాయక్, రవీందర్ నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మనూర్ లో విషాద ఘటన విషయం తెలుసుకుని బాధిత కుటుంబాన్ని ఓదార్చిన గుర్రపు మచ్చేందర్

మనూర్,అక్టోబర్ 19(మనం న్యూస్): మనూర్ మండల కేంద్రంలో కొద్ది రోజుల క్రితం జరిగిన విషాదకర ఘటనలో ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకే కుటుంబానికి చెందిన మటూరు నరసింహరెడ్డి, కృష్ణవేణి, సంగమేశ్వర రెడ్డి మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది.

ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రపు మచ్చేందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సాగర సంగం అధ్యక్షులు, కృష్ణాపూర్ మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, మనూర్ సర్పంచ్ భర్త గంపలి సిద్ధారెడ్డి, రానాపూర్ సర్పంచ్ సంగారెడ్డి, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్, పిరెడ్డి, రాంరెడ్డి, మారుతి, మాణిక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విఠల్ రెడ్డి, నరసింహ రెడ్డి, నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆదిత్య జ్యూస్ పాయింట్ ప్రారంభించిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం

జహీరాబాద్ అక్టోబరు 19 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణం వెంకటేశ్వర షాపింగ్ మాల్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆదిత్య జ్యూస్ పాయింటు సెంటరు ను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివకుమార్, చెంగల్ జైపాల్ ముదిరాజ్,సుమిత్ర పవార్, పూల్ సింగ్, కీరు,జ్ఞానేందర్, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉద్యోగ అన్వేషణ చేస్తూనే వ్యాపార సంస్థలు నెలకొల్పి నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యావంతులు స్వయం కృషితో ఎదగడం తోపాటు తన తోటి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు.



# కంది మండల కేంద్రంలో దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**జై భవానీ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన ఎమ్మెల్యే**



కంది మనం న్యూస్ అక్టోబర్ 19: సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో జై భవానీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాభవాని అమ్మవారిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు తొలగిపోవాలని, కరువు కాటకాలు రాకుండా, విద్యుత్, తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రజలంతా ప్రశాంతమైన జీవితం గడపాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజల కష్టాలు తొలగిపోయి, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలోబుచ్చిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్ , శంకర్ గౌడ్, ఆనంద్ రావు, రవికుమార్, నందకిషోర్, వీరేశం, జంగయ్య, గౌస్, నవాజ,మురళి, భవానీ యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి

**- అమ్మవారి అన్నప్రసాదం, అలంకరణలకు విరాళాల అందజేత**

పటాన్చెరు, అక్టోబర్ 19 (మనం న్యూస్): శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పటాన్చెరు నియోజకవర్గంలోని భారతీనగర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన సుమారు 19 దేవి నవరాత్రి ఉత్సవాల్లో బీజేపీ సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి అలంకరణలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాల నిర్వహణకు తనవంతు సహకారంగా విరాళాలు అందజేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను, భక్తిభావాన్ని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా



కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ..అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. భారతదేశం సుభిక్షంగా ఉండాలని, దేశ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సాయి, వెంకట హర్ష తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా నూతన వస్త్రాల పంపిణీ

**హుగ్గెల్లి గ్రామ సర్పంచి పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి**



జహీరాబాద్ అక్టోబర్ 19 మనం న్యూస్: దసరా పండుగను పురస్కరించుకుని హుగ్గెల్లి గ్రామ సర్పంచి పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను దసరా కానుకగా అందజేశారు. పండుగ వేళ సిబ్బందిలో ఆనందాన్ని నింపుతూ, వారి సేవలను గుర్తించి వస్త్రాలు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచి పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర కీలకమని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వారి కృషి ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మహిపాల్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దాండియా వేడుకల్లో మహిళల జోరు





**పీవీఆర్ గార్డెన్లో సందడే సందడి**

**మెగా దాండియా నిర్వహణ మహాద్భుతం**

**మాస్టర్స్ వినోద్, పూల్ సింగ్లకు రాథోడ్ సుభాష్ అభినందనలు**

జహీరాబాద్ అక్టోబరు 19 మనం న్యూస్: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ గార్డెన్ లో రాక్ డ్యాన్స్ స్టూడియో ఈవెంట్స్ టీమ్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా దాండియా కార్యక్రమం ఘన విజయం సాధించింది. ఈ వేడుకల్లో మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా దాండియా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళా సోదరీమణులందరికీ నిర్వాహకులు ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటరు రాథోడ్ సుభాష్ మాట్లాడుతూ రాక్ డ్యాన్స్ స్టూడియో ఈవెంట్స్ టీమ్ ఆధ్వర్యంలో మెగా దాండియా కార్యక్రమాన్ని ఎంతో అద్భుతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన డ్యాన్స్ మాస్టర్స్ వినోద్, పూల్ సింగ్లను ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు, యువతులకు ఆహ్లాదాన్ని అందించడంతో పాటు భారతీయ సంస్క ృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రముఖ సంఘ సేవకులు బండి సుధాకర్ మాట్లాడుతూ మెగా దాండియా కార్యక్రమానికి మహిళా సోదరీమణుల నుంచి లభించిన సహకారం, ఆదరణ ఎంతో సంతోషాన్ని కలిగించాయన్నారు. వారి ప్రోత్సాహంతో రానున్న రోజుల్లో మరిన్ని గొప్ప కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమాజంలో ఐక్యత, సాంస్కృతిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు.

ఈ మెగా దాండియా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటేశ్వర షాపింగ్ మాల్ అధినేత నీలా వెంకటేశం గుప్తా, ఎస్ఐ వినయ్ కుమార్, పీవీఆర్ గార్డెన్ అధినేత పురుషోత్తం రెడ్డి, డాక్టర్ సీతారామరాజు, నారాయణ, డాక్టర్ రాజ్ కుమార్ (ఎండీ), ప్రముఖ సంఘసేవకులు బండి సుధాకర్ తదితరులు హాజరయ్యారు. వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, మహిళా ప్రతినిధులు, డ్యాన్స్ మాస్టర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొత్తంగా రాక్ డ్యాన్స్ స్టూడియో ఈవెంట్స్ టీమ్ నిర్వహించిన మెగా దాండియా వేడుకలు మహిళలు, యువతుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు పట్టణంలో పండుగ వాతావరణాన్ని మరింత సందడిగా మార్చాయి. కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేస్తూ సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## దేవీ నవరాత్రోత్సవాల్లో పాల్గొని భవానమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు పొందిన మాజీ మంత్రి ఏసీఆర్



జహీరాబాద్ అక్టోబరు 19 మనం న్యూస్: మొగుడంపల్లి మండలంలోని మారుమూల గ్రామమైన ఖాన్ జమాల్ పూర్ (భవానమ్మపల్లి) గ్రామంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న దేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా సోమవారంనాడు రాష్ట్ర మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టరు ఎ.చంద్రశేఖర్ గ్రామాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందుతూ, జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో,ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆత్మ కమిటీ ఛైర్మన్ పి రామలింగారెడ్డి, మొగుడంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పవన్ రాథోడ్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంజి హుగ్గెల్లి రాములు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అర్షద్ అలీ,జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మక్సూద్ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కండెం నర్సిములు, గ్రామ సర్పంచి బ్రహ్మానంద్ రెడ్డి, కౌన్సిలరు మహేష్ కుమార్, సర్పంచులు ప్రేమ్ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.





## తిమ్మయిపల్లిలో వైభవంగా శ్రీ సప్తశతి చండీయాగం



నంగునూరు అక్టోబర్ 19 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ సప్తశతి చండీయాగాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 'ది రాక్ స్టార్ యూత్ అసోసియేషన్','రెడ్డి సంఘం' సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం పవిత్రమైన వాతావరణంలో జరిగింది.

ప్రముఖ వేద పండితులు అజయ్ శర్మ మరియు వారి శిష్య బృందం నేతృత్వంలో శాస్త్రోక్తంగా హోమాలు, ప్రత్యేక పూజలు నెరవేర్చారు. ఈ సందర్భంగా వేద పండితులు అజయ్ శర్మ మాట్లాడుతూ... శ్రీ సప్తశతి చండీయాగం నిర్వహించడం వల్ల మానసిక ప్రశాంతత, ఆయురారోగ్యాలు, ధనలాభం మరియు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తులకు వివరించారు. హోమం కార్యక్రమం భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు, రెడ్డి సంఘం సభ్యులు ది రాక్ స్టార్ యూత్ సభ్యులు,గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మొగుడంపల్లి బీజేపీ మండల అధ్యక్షుడిగా నీలావలం జగన్ నియామకం

**నియామక పత్రం అందజేసిన సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**



జహీరాబాద్ అక్టోబరు 19 మనం న్యూస్: మొగుడంపల్లి మండల నూతన కమిటీ బీజేపీ అధ్యక్షుడిగా నీలావలం జగన్ నియమితులయ్యారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అతణ్ణి మొగుడంపల్లి మండల కమిటీ బిజెపి అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు అందుకున్న వెంటనే అధ్యక్షుడి నియామకం అమలులోకి వస్తుందని ఆ ఉత్తర్వల్లో ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, నౌబాద్ జగన్నాథ్, ఉపాధ్యక్షుడు గొల్ల భాస్కర్తో పాటు జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నీలావలం జగన్కు పార్టీ నాయకులు అభినందనలు తెలియజేస్తూ, మండలంలో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

